కర్నూలు | నంద్యాల
వార్త
19 జూన్, 2024 బుధవారం పేజీలు 4

# పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు..



**కొత్తపల్లి, జూన్18, ప్రభాతవార్త :**
శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణంలో సర్వం కోల్పోయిన పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపమని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్ధేశ్వరం, జానాలగూడెంలో భూసమస్యలతో బీడు భూములులగా మారిన భూముల్లో స్థానికులు మొక్కలు తీసేందుకు ప్రయత్నిస్తుండగా వారికి మద్దతు తెలిపేందుకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి బయలు దేరారు. అంతకు ముందు ఆయన సప్తనదుల సంగమేశ్వరంలో వేపదారు శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆయన బయలుదేరుతుండగా ఆత్మకూరు సీఐ నాగభూషన్, కొత్తపల్లి యస్ఐ హరిప్రసాద్, పాములపాడు యస్ఐ ఆశోక్‌లు ఆభూముల్లో 145 సెక్షన్ అమల్లో ఉందని అడ్డుకున్నారు. అనంతరం విలేకరులతో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయి లో విచారించి న్యాయం చేస్తామంటున్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణంలో సర్వం కొల్పోయి కనీస సౌకర్యలు విద్యుత్, రహదారి మార్గంలేని అటవీ ప్రాతంలో నివసిస్తున్న పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపమన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పేదలకు న్యాయం జరిగేలా చూడలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధేశ్వరం ,జానాలగూడెం, బలపాలతిప్ప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# యువకుడుపై.. కత్తితో దాడి..!


- : కురుకుంద గ్రామంలో ఫారుక్ అనే యువకుడు రౌడియిజం
- : కవ్వబన్ను వ్యాపారం చేసుకునేందుకు హైద్రబాద్‌కు వెళ్లి వచ్చే క్రమంలో ఘర్షణ
- : మధ్యవర్తిగా వ్యవహరించినందుకు నిండు ప్రాణం కత్తికి బలి
- : క్రిష్ణాపురం గ్రామానికి చెందిన నా స్నేహితుని బెదరిస్తావా అంటూ అగ్రహం
- : బక్రీద్ పండుగ పర్వదినం నాడు రెండు కుటుంబాలలో విషాదచాయాలు
- : కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన సిఐ లక్ష్మినారాయణ
- : తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు

నేటి సమాజంలో యువతరం చేస్తున్న అత్యాయత్నాలకు పాల్పడుతూ గౌరవంగా జీవనం కొనసాగిస్తున్న తల్లిదండ్రులకు చివరకు పోలీసు స్టేషన్‌లలో కేసులే నమోదు చేస్తున్న తీరు నమ్మలేనిదని చెప్పవచ్చు. ఒక క్షణం ఆవేశంతో అగ్రహించి ఒకరిపై ఒక్కరు చరవాణిలో సంభాషణలు చేసుకోవడంతో చివరకు కత్తిపోట్లతో ప్రాణాలే పోగొట్టుకుంటున్నారు. తన స్నేహితుని కోసం మధ్యవర్తిగా వ్యవహరించిన ఖాదర్‌వలి(21) నిండు ప్రాణంను బక్రీద్ పండుగ పర్వదినం రోజున బలి తీసుకుంది. విషయం తెలుసుకున్న ఆత్మకూరు అర్బన్ సిఐ లక్ష్మినారాయణ వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని విచారణ చేపట్టడం జరిగింది. సిఐ తెలిపిన వివరాలు...

2లో



**ఆత్మకూరు జూన్18, ప్రభాతవార్త:**
ఆత్మకూరు పట్టణంలోని అర్బన్‌కాలనీలో నివాసం ఉంటున్న ఖాదర్‌వలి అనే యువకుడు మండల పరిధిలోని క్రిష్ణాపురం గ్రామానికి చెందిన ముర్తుజావలి అనే యువకుడు స్నేహితుడు కావడంతో ఇదే మండల పరిధిలోని కురుకుంద గ్రామానికి చెందిన ఫరుక్ అనే యువకుడు ఇద్దరు కలసి కవ్వబన్ను వ్యాపారంను కొనసాగిచేందుకు



# ఆత్మహత్యలు..ఆరంభం..!




రైతులకు పిడుగులాంటి వార్త. నూతనంగా మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం జరగబోతుందని, నాలుగు గ్రామాలతో పాటు సారవంతమైన పొలాలు ముంపునకు గురవుతాయని, దిక్కుతోచని స్థితిలో రైతులు రోడ్డెక్కారు, ధర్నాలు చేశరు. చివరికి నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. రాజకీయ నాయకులు అప్పటి జిల్లా కలెక్టర్ జిలానీ స్పందించి అప్పటికప్పుడు ఎలాంటి రిజర్వాయర్ నిర్మాణంలేదని రైతులకు మాటిచ్చారు. అంతాబాగానే ఉందనుకున్నారు. కానీ అప్పటి నుంచే అసలు సమస్య మొదలయ్యింది. పొలాల డిమాండ్ పడిపోయింది. క్రయవిక్రయాలు ఆగిపోయాయి. శుభకార్యాలు, చదువులు వాయిదా పడ్డాయి. కొన్ని ఆగిపోయాయి. అప్పులు కట్టలేని పరిస్థితి, రైతన్నలపై అప్పులు చెల్లించాలంటూ అప్పు ఇచ్చిన వారి ఒత్తిడి పెరిగింది. చివరికి ఆత్మహత్యలు ఆరంభమయ్యాయి. ఈ ఆత్మహత్యలు ఇంతటితో ఆగేనా... కొనసాగేనా..?

**మిడుతూరు, ప్రభాతవార్త :**

- మృత్యుపాశంలా మారిన మల్లికార్జున రిజర్వాయర్
- ఆత్మహత్యలు ఆగేనా..? కొనసాగేనా..?

మిడుతూరు మండలంలో గతంలో చేపట్టిన అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను జపాన్ వారి ఆర్థిక సాయంతో అలగనూరు గ్రామ పరిధిలో దాదాపు 3600 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టారు. ఈ రిజర్వాయర్ నుంచి మిడుతూరు మండలానికి ప్రత్యక్షంగా ఎలాంటి సాగునీటికి ఉపయోగం లేదు. ఇతర జిల్లాల వారి కోసం నిర్మించారు. అప్పట్లో ఇక్కడి రైతులు త్యాగం చేసిన పొలాల ఫలితం ఇతర ప్రాంతాల వారికి ఉపయోగ పడుతుంది. అదేవిధంగా గత యేడాది మిడుతూరు మండలంలోని చింతలపల్లి, దేవనూరు, సున్నంపల్లి, గుడిపాడు గ్రామాల పరిధిలోని పొలాలతో పాటు పీరుసాహెబ్‌పేట, కడుమూరు, చౌట్కూరు గ్రామాల పరిధిలోని కొంత పొలాలను కలుపుకుని మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం చేపట్టబోతున్నారని పిడుగులాంటి వార్త రావడంతో ఒక్కసారిగా ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఉలిక్కిపడ్డారు. ఎందుకంటే 17 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణం చేపడితే ఆయా గ్రామాల్లోని వేలాది ఎకరాలు, కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయి. దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడారు. అంతేగాకుండా రిజర్వాయర్ నిర్మాణం కోసం జిల్లాస్థాయి అధికారులు సర్వే పనులు మొదలుపెట్టగా అది గమనించిన రైతులు అధికారులను అడ్డుకొని అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులు ఆ వెంటనే ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. చివరికి ఆయా గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ కార్యాల యాన్ని ముట్టడించడంతో అప్పటి నంద్యాల జిల్లా కలెక్టర్ జిలానీ స్పందించి మిడుతూరు మండలంలో మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం ఉండదని ప్రకటించారు. అయితే అప్పటి నుంచి రైతులకు మరో కొత్త సమస్య మొదలయ్యింది. రైతులు తమ అవసరాల కోసం పొలాలు విక్రయించడానికి ప్రయత్నిస్తే..

• వివరాలు 2లో



# ఫీజుల.. మోత..!

- ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఇష్టారాజ్యం
- విద్యాశాఖ అధికారులు పట్టించుకోని వైనం

నంద్యాల కేంద్రమైన నంద్యాల్లో వీధికోక ప్రైవేట్ పాఠశాల వెలసింది. సందు సందుకు ప్రైవేట్ పాఠశాలలు వెలువడడంతో ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్లు వెలవెలబోతున్నాయి. సామాన్య ప్రజలు తమ పిల్లలను బాగ చదించుకోవడానికి ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఈసంవత్సరం భారీగా ఫీజులు పెంచారు. ఇదేమని అడిగిన తల్లిదండ్రులకు మేం కూడ విద్యాశాఖాధికారులకు లంచాలు ఇవ్వాల్సి వస్తోందని విద్యాశాఖ పై నుంచి క్రిందిస్థాయి అధికారులకు మాములు ఇచ్చుకోవాల్సి వస్తుందన్న అవేదన వ్యక్తం చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మా పాఠశాలలో చేరాలంటే ఈ ఫీజులు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని ఇష్టమైతే చేర్చండి కష్టమయితే మానుకోండి అనేవిధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమన్యాలు వ్యవహారిస్తున్నాయి. అధిక ఫీజులతో పెట్రేగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల పట్ల, జిల్లా విద్యాశాఖ చోద్యం చుస్తుందన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఎల్‌కేజి, యుకేజి, నర్సరీ స్థాయి నుంచి అడ్మిషన్ ఫీజుతో పాటు కంప్యూటర్ ఫీజు పేరుతో ఒక్కొ విద్యార్థి నుంచి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. దీనిపై ఒక నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

2లో

**నంద్యాల విద్య, జూన్ 18, ప్రభాతవార్తః**
ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల వివరాలు ఉత్తర్వులుః ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వ్యవహారించాలి 1944లో జీఓనం.1 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుంచి వసూలుచేసిన ఫీజుల నుంచి 50 శాతం మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలి. ప్రతి ఏడాది వార్షిక అడిట్ నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలి. జీఓ నం.42 ప్రకారం ఫీజులు పెంచాలంటే డిస్ట్రిక్ ఫే రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. జీఓనం.246 ప్రకారం పాఠశాలల నిర్వహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలి. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో పేరెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలి. ఈ అసోసియేషన్‌లో ఇద్దరు తల్లిదండ్రులకు భాగస్వామ్యం కల్పించాలి. 2009లో జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులు జీఓనం.91 మేరకు పాఠశాలల్లో స్టేషనరీ, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పాఠశాల ప్రాంగణంలో కౌంటర్లు ఏర్పాటు చేయరాదు. పాఠశాల బోర్డులపై ఐఐటి, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఈటెక్నో, ఈశాస్త్ర అన్న తోకలు ఏవి తగిలించకూడదు..

# ఇంటర్ మినిస్టిరియల్ సెంట్రల్ టీమ్‌కు పంట నష్టాన్ని వివరించండి

**- జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు**



**నంద్యాల, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధిః**
గత సంవత్సరం రబీ సీజన్‌లో పంట నష్టపోయిన వివరాలను ఇంటర్‌మినిస్టిరియల్ సెంట్రల్ టీమ్‌కు స్పష్టంగా నివేదించాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను అదేశించారు. మంగళవారం ఆయన చాంబర్‌లో కేంద్ర కరువు బృంద పర్యటనపై జాయింట్ కలెక్టరు టి రాహుల్ కుమార్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కేంద్ర బృంద టీమ్ లీడర్ న్యూఢిల్లీ డిపార్టుమెంట్ అఫ్ ఎక్స్పెండెచర్ డైరెక్టరు చిన్మయ గాట్మెర్ తాగునీరు పారిశుద్ద్యశాఖ డిప్యూటి అడ్వయిజర్ పిహెచ్ అశిస్‌పాండే కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సెక్రెటరీ అరవింద్‌కుమార్ సోని సభ్యుల బృందం ఈనెల 20న జిల్లాకు రానుందని కేంద్ర కరువు బృందం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి కరువు తీవ్రతను ఆ బృంద పరిశీలకులకు సమగ్రంగా వివరించేలా చర్యలు చేపట్టాలని సంబందిత వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను అదేశించారు. కరువుకు సంబంధించి 13 మండలాల్లో 36,389 హెక్టార్‌లలో పప్పు శనగలు, 4,116 హెక్టార్‌లలో మినుములు, 2,076 హెక్టార్‌లలో పొగాకు, 12,908 హెక్టార్‌లలో జొన్నపంటలకు జరిగిన నష్టాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో ఇంటర్‌మినిస్టిరియల్ టీమ్‌కు వివరించాలన్నారు. తమ్మరాజు పల్లిలోని వాటర్‌స్కీమ్‌ను, కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడు గ్రామం, ఉయ్యలవాడ మండలంలోని హరివరం గ్రామాల్లో కేంద్ర కరువు బృందం క్షే త్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించనున్న నేపథ్యంలో వివిధ పంటలను సాగుచేసి నష్టపోయిన రైతులతో ముఖాముఖీ నిర్వహించాలని కలెక్టరు సూచించారు. ఇందకు సబంధించి నష్టపోయిన పంటల ఫోటోలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శించాలన్నారు. అలాగే పశుగ్రాస కొరత వల్ల తగ్గిపోయిన పాల ఉత్పత్తి మండలాల్లో కూలీలకు కల్పించిన పనులు, ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా, రబీలో సాగుకు సరఫరా చేసిన సాగునీటికి సంబంధించిన వివరాలను అధికారులకు నివేదికలు సిద్దం చేసి పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించేందుకు సిద్దంగా ఉండాలని కలెక్టరు అదేశించారు. ఈసమావేశంలో డిఆర్వో పద్మజ జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, ఉద్యానశాఖాధికారి నాగరాజు, భూగర్భజల శాఖ డిడి రఘురాం. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్‌కు అభినందనలు



**కర్నూలు హాస్పిటల్, జూన్ 18, ప్రభాతవార్తః**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు యాదవ్ నియామకం పట్ల జిల్లా టిడిపి అధ్యక్షులు టి తిక్కారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్‌యాదవ్‌లతో కలిసి హార్షం వ్యక్తం చేస్తు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా టిడిపి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పుడు పార్టీ సిద్దాంతాల గురించి కొంత మంది పత్రికల వారు ప్రశ్నించగా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని వారిని అత్యున్నతస్థాయికి చేర్చడమే పార్టీ లక్ష్యమన్నారన్నారు. దానిని ప్రస్తుత టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తూ.చ తప్పక పాటిస్తు అమలు చేస్తున్నారనడానికి నిదర్శనం శ్రీనివాసరావు యాదవ్ నియామకం అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో కూడ ఎంతో మంది బీసీలను బడుగు, బలహీనవర్గాల వారికి మంత్రివర్గంలో స్థానం కల్పించి వారిని ప్రొత్సహించారని బిసి సామాజిక వర్గం నుండి కెఇ కృష్ణమూర్తిని ఉపముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా యనమల రామకృష్ణుడును, కొల్లు రవీంద్రకు మంత్రిగా అవకాశం కల్పించార న్నారు. పల్లా శ్రీనివాసరావు ఎంతో ఉన్నత ప్రామాణికాలను కలిగిన వారని అలాంటి వ్యక్తిని పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించి వారిపై మరింత బాధ్యతను ఉంచారని వారు రానున్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టంగా తయారుచేయడంలో సఫలీకృతులు కావాలని మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటూ కర్నూలు టిడిపి పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్షావలి, బెత కృష్ణ, ఎస్ ముంతాజ్, సత్రం రామకృష్ణుడు, రవికుమార్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు విధులకు అలస్యంగా వస్తే చర్యలు

**- కేంద్రం అదేశాలు**

**నంద్యాల విద్య, జూన్ 18, ప్రభాతవార్తః**
ప్రభుత్వ ఉద్యోగుల హాజరుపై కఠినంగా వ్యవహారించాలని అన్నిరాష్ట్రాల ప్రభుత్వ శాఖలను కేంద్రం అదేశిస్తు ఉత్తర్వులు జారీచేసింది. ఉద్యోగస్థులు తరచు అఫీసులకు, కార్యాలయాలకు అలస్యంగా రావడం సమయం ముగియకముందే వెళ్లిపోవడాన్ని తీవ్రంగా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. చాల మంది ఉద్యోగులు బయోమెట్రిక్ హాజరు వేయడం లేదని గుర్తించామని ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాల్సిందే అన్నారు. అలస్యంగా వచ్చినా, ముందుగా వెళ్లిపోతున్న ఉద్యోగుల సెలవుల్లో కోత పెట్టాలని సూచించింది. నిజంగా ఉద్యోగులకు తగిన కారణాలు ఉంటే నెలలో రెండుసార్లు అలస్యంగా రావడాన్ని పరిగణించవచ్చని సూచించింది. ఇక నుండి కార్యాలయాల్లో పనితీరు మెరుగుపరిచేందుకు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అదేశించింది.

# భారీ జనసందోహంతో భూమా అఖీల ప్రియకు ఘనస్వాగతం



**ఆళ్లగడ్డ, జూన్ 18, ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గెలుపొందిన భూమా అఖీలప్రియ తొలిసారిగా మంగళవారం పట్టణానికి రావడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఆమె నేరుగా పట్టణ శివారులోని భూమా ఘాట్‌కు చేరుకొని స్వర్గీయ భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డిలకు నివాళ్లు అర్పించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, టిడిపి నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, పెద్ద ఎత్తున కూటమి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు



**ఎమ్మిగనూరు, జూన్18 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప నగర్ కాలనిలో నీటి కోరతతో కాలని వాసులు తీవ్ర ఇబ్బందులును చూసి ఎమ్మెల్యే బోరు వేయించడం ద్వారా ప్రత్యేక ధన్యవాదలు కాలని వాసులు తెలిపారు. ఈసందర్భంగా టీడిపి నాయకులు మాట్లాడుతూ సోమప్ప నగర్ కాలనీలో నీటి కోరతతో చాలా దూరం నుండి త్రాగునీరు తెచ్చుకోవడం జరుగుతుందని ఎన్నో సార్లు అధికారులకి తెలిపిన పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని పోవడంతో వెంటనే మునిసిపల్ అధికారులుకు అదేశాల ఇవ్వడంతో కాలనీలో మునిసిపల్ కాంట్రాక్టర్ రాజేంద్ర ద్వారా బోరు వేయించారిని త్రాగునీటి సమస్య తీరడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టీడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# పాఠశాల విద్యను నిర్వీర్యం చేసే ఉత్తర్వు 117ను రద్దు చేయాలి - ఏపీటీఎఫ్

**బనగానపల్లె ,జూన్ 18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నూతన విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ తీసుకోవడం, విద్యావ్యవస్థలో మార్పుకు శ్రీకారం చుట్టినట్లు అవుతుందని ఏపీటీఎఫ్ హర్షం వ్యక్తం చేసింది. ఏపీటీఎఫ్ బనగానపల్లె డివిజన్ కార్యాలయంలో బనగానపల్లె మండల అధ్యక్షులు జె.వెంకటకృష్ణుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యను అందులోను ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే ఉత్తర్వు 117ను రద్దుచేసి పాఠశాల విద్యకు పునర్జీవం తీసుకురావాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.మధుసూదన్‌రావు, జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి నూతన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను పత్రికాముఖంగా కోరారు. ఈ సందర్భంగా మాధవస్వామి, మధుసూదన్‌రావులు మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమానికి సమాంతరంగా తెలుగు రాష్ట్రంలో మాతృభాషగా వెలుగొందుతున్న తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని కోరారు.




3,4,5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 3,4,5 తరగతుల పిల్లలు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలలకు వెళ్లలేక అనేకమంది పిల్లలు పాఠశాలలు మానేసి బాలకార్మికులుగా మారుతున్నారని వెంటనే ఉత్తర్వు 117ను రద్దు చేయాలని కోరారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోగలిగితే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలను గాడిలో పెట్టినట్లవుతుందని తెలిపారు. బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్య సమస్యల పట్ల ఏపీటీఎఫ్ నిర్విరామంగా కృషి చేస్తుందని అందులో ప్రతి ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని ఆయన కోరారు. నూతనంగా ఎన్నికకాబడిన నాయకులను అభినందించారు. అనంతరం ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులుగా మూడవసారి ఎన్నికైన బి.మాధవస్వామిని అదే విధంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఎం.మధుసూదన్‌రావును ఏపీటీఎఫ్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర లెక్చరర్ ఈరన్న, రాష్ట్ర కౌన్సిలర్లు వి.సుబ్బరాయుడు, కె.గోవిందనాయక్, అవుకు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోలియ నాయక్, ఓబులేసు, కొలిమిగుండ్ల మండల ప్రధాన కార్యదర్శి కె.రమేష్, కస్బా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న, నాయకులు బాలాజీ నాయక్, శేఖర్, రహిమాన్, కృష్ణయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్ ,జూన్ 18, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు మంగళవారం రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అమ్మవారికి కుంకుమార్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని సాధుకొట్టం గ్రామానికి చెందిన సంగు శ్రీనివాసరెడ్డి ఆహ్వానం మేరకు శ్రీ చౌడేశ్వరిదేవి మొక్కుబడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ ఇందిరారెడ్డి హాజరయ్యారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే ఆలయ ఈవో కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు ఆమెకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇందిరారెడ్డిచేత అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్సీలో సీఆర్‌ఎంటీ లకు వెయిటేజ్ కల్పించాలి.

**గోనెగండ్ల జూన్ 18 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీ(ఉపాధ్యాయ ఉద్యోగ నియామాకాలు)లో ఎంఈవో కార్యాలయాలో సీఆర్‌ఎంటీ లుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం వెయిటేజ్ కల్పించాలని కర్నూలు జిల్లా సీఆర్‌ఎంటీ నాయకులు పుల్లన్న,గోవిందరాజు,రవికుమార్ కోరారు.మంగళవారం స్థానిక ఎంఈవో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా విద్యాశాఖలో సీఆర్‌ఎంటీ,ఎంఐఎస్,టీడీసీ,పీటీఐ,ఐఈఆర్‌టీలుగా కాంట్రాక్ట ఉద్యోగులుగా పని చేస్తున్నారు.ప్రస్తుతం కొత్త ప్రభుత్వం 2024లో ఇంటర్,డీఎడ్,డిగ్రీ, బీఎడ్,టీఈటీ,బీపీఈడీ,ఎంపీఈడీలో సమానంగా అర్హతలున్నా ఉన్న మాకు పరీక్షలలో వెయిటేజీ కల్పించాలని కోరుతున్నామన్నారు.గత ప్రభుత్వ ం మాకోరికలు నెరవేర్చలేదని పనికి సమాన వేతనం ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వమైనా మాకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌ఎంటీలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడు కురువలకు సముచిత స్థానం కల్పించాలి

**- కౌతాళం మండలాధ్యక్షులు కురువ వీరేష్ వినతి**

**కౌతాళంరూరల్, జూన్18, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లాలో ఉన్న కురువలకు టీడీపీ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబనాఆయుడు సముచిత స్థానం కల్పించాలని కర్నూలు జిల్లా కురువ సంఘం సహాయ కార్యదర్శి, కౌతాళం మండలాధ్యక్షులు కురువ వీరేష్ కోరారు. ఈ మేరకు మంగళశారం ఆయన మాట్లాడుతూ కురువలను నమ్మి రెండు ఎంపీ, ఒక ఎమ్మెల్యే స్థానాన్ని కేటాయించిన చంద్రబాబునాయుడికి ముగ్గురిని గెలిపించి కానుకగా ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు కురువలకు ఒక మంత్రి పదవి ఇచ్చినందుకు చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్నాడని హర్షం వ్యక్తం చేశారు. అలాగే కర్నూలు జిల్లాలో ఉన్న కురువలకు మా కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షుడు మాన్వి దేవేంద్రప్పకు డీసీసీ బ్యాంకు చైర్మన్ పదవిని ఇవ్వాలని, అలాగే కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని వారు కోరారు. వీళ్లిద్దరూ పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ పార్టీ కోసం పోరాడుతున్నారని, టీడీపీ పార్టీని నమ్ముకొని పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేశరని చెప్పారు. ఇలాంటి వారికి తప్పకుండా పదవి ఇవ్వాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు కురువ రమేష్, కురువ శివకుమార్, అనుమేష్, భీరప్ప, దేవేంద్ర, రమేష్, వీరలింగ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదముస్లీ,దూదేకుల పిల్లలకు సేవ చేస్తు డాక్టరుబాబున్ అబినందనీయుడు

**నంద్యాల,హస్పటల్, జూన్ 18,ప్రభాతవార్త**

నంద్యాల పట్టణంలో పేద ముస్లీం, దూదేకుల పిల్లలకు 40 సంవత్సరాలుగా ఉచితంగా ఒడుగులు చేస్తున్న డాక్ట బాబున్ అబినందనీయుడు రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టి సంక్షేమశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. మంగలవారము స్థానిక శ్రీనివాససెంటరులోడాక్టరుబాబున్ నేతృత్వంలో 200మంది పిల్లలకు ఉచిత ఒడుగుల కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమానికి మంత్రి ఫరూక్ హాజరు అయ్యారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ పేద ముస్లీ, దూదేకుల పిల్లలకు ఎలాంటి ఫీజు తీసుకోకుండా ఉచిత శస్త్ర చికిత్స శిబిరాన్ని 40సంవత్సరాల నుండి నడుపుతున్న డాక్టరుబాబున్ అబినందనీయుడని చెప్పారు., ఈ కార్యక్రమయంలో దూదేకుల సంఘం రాష్ట్ర కోశాదికారి దస్తగిరి జిల్లా అద్యక్షులు వాసవి దస్తగిరి.జిల్లా కార్యదర్శి గోల్డుదస్తగిరి, జిలా కోశాదికారి వుశేనప్ప, నంద్యాల అద్యక్షులు షేక్షావలి, సెక్రటరి అదాంసాహేబ్ పట్టణకోశాదికారి సోమశేఖరు సానియర్ నాయకులు వన్నూరు సీడ్ ్ బాబు, క్రాంతి,యూత అద్యక్షులు గబ్బరుదస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిటి కాలనీలో డంప్‌యార్డును వెంటనే తొలగించండి - సిపిఐ

**ఆత్మకూరు జూన్18,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్‌డిటి కాలనీలో నివాసం ఉంటున్న ఎస్సీ,ఎస్టీ ప్రజల మద్యలో ఉన్న పాతబావిలో మున్సిపాలిటి చెత్తతో పాటు వ్యర్థ పదార్థాలు నింపి ప్రజలకు ఉపయోగపడే నీటిని కలుషితం చేయడం సరైందికాదని సిపిఐ కార్యదర్శి ప్రతాప్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌డిటి కాలనీలో ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఉరికి చివరిలో జీవనం కొనసాగిస్తున్న ఎస్సీ,ఎస్టీ కాలనీల మద్యలో ఉన్న బావిలో మున్సిపాలిటి చెత్తచేదారంను నింపి దంపుయార్డుగా మార్చడం సరైంది కాదని అగ్రహాం వ్యక్తం చేశారు. ఆర్‌డిటి కాలనీలో దంపుయార్డును వెంటనే తొలగించాలని వివరించారు. వర్షాకాలంలో ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు తలెత్తి దోమల బెడదతో పాటు దుర్గందపు దుర్వాషన వెదజలుతూ రెక్కడితే డొక్కడని కష్టా జీవులను ఆనారోగ్య పాలు చేస్తుంది మున్సిపాలిటి అధికారులే బాద్యతగా వ్యవహరించాలన్నారు. కలుషితమైన నీరును త్రాగే కాలనీ ప్రజలకు ఇప్పటికైన స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి దంపుయార్డు నుంచి కాలనీ ప్రజలకు విముక్తి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సిపిఐ నాయకులు కేతం వెంకటశివుడుయాదవ్, శ్రీనివాసులు, ఏసుపు, మహిళ కార్యదర్శి స్వాతి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## ఆరోగ్యం కోసం యోగ సాధన చేయాలి

**-రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి**

**కర్నూలు హాస్పిటల్, జూన్ 18, ప్రభాతవార్తః** ఆధునిక జీవితంలో ఆరోగ్యం కోసం ప్రతిరోజు విద్యార్థులు యోగ సాధన చేయాలని రాష్ట్ర యోగ సంఘం చైర్మన్, 26వ వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం 10వ అంతర్జాతీయ యోగ దినోత ్సవంలో భాగంగా కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా యోగ సంఘం క్రీడాభారతి కర్నూల జిల్లా శాఖ సంయుక్త అధ్వర్యంలో జిల్లాస్థాయి యోగ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా యోగ సంఘం అధ్వర్యంలో నిర్విరామంగా యోగా క్రీడాకారుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లా నుంచి ఇప్పటికే 10 మంది అంతర్జాతీయ స్థాయికి, వంద మందికి పైగా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా కీర్తిని ఇనుమడింప చేశారన్నారు. ఈకార్యక్రమంలో యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి జిల్లా యోగ సంఘం ప్రతినిధులు అశోక్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శశిధర్, సురేష్, లాలన ప్రియ, పోటీల నిర్వహక కార్యదర్శి మునిస్వామి, శ్రీనివాసులు, జాతీయ యోగ నిర్ణేత షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**ఆదోని,జూన్ 18,ప్రభాతవార్త**

పట్టణంలో ఎవరైనా ఫుట్‌పాత్ స్థలాన్ని ఆక్రమించి బంకులు,తోపుడు బండ్లు పెట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ మంజునాథ్ అన్నారు. జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్, డిఎస్పీ శివనారాయణస్వామిల ఆదేశాల మేరకు పట్టణంలోని భీమాస్‌సర్కిల్ నుండి ఓల్డ్ బ్రిడ్జి వరకు ఉన్నటువంటి దుకాణాల యజమానులతో స్థానిక ట్రాఫిక్ పోలీసస్టేషన్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలకు వచ్చే కస్టమర్లు వాహనాలను రోడ్డు మీద పార్క్ చేయించడం వలన మరియు దుకాణాల ముందు ఉన్న ఫుట్‌పాత్ స్థలాన్ని కూడా ఆక్రమించి బంకులు,తోపుడు బండ్లను పెట్టించడం వలన రహదారి మీద వెళ్లే ప్రజలకు,వాహనాలకు అంతరాయం కలిగి ట్రాఫిక్ సమస్యలు కలిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కావున దుకాణ యజమానులు దుకాణం ముందు నో పార్కింగ్ బోర్డులు,వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకుని వాహనాలు రాంగ్ పార్కింగ్ చేయకుండ చూసుకుని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు. లేనియడల దుకాణ యజమానులకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వం అందించే సబ్సీడీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

**పత్తికొండ,జూన్ 18,ప్రభాతవార్త**

ప్రభుత్వం అందించే సబ్సీడీ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు మోహన్ విజయ్‌కుమార్,ఏఓ వెంకటరాముడులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల్లో కంది,కొర్ర విత్తనాలు సబ్సీడీ కింద అందుబాటులో ఉన్నాయని వీటిని రైతులు వినియోగించుకోవాలన్నారు. మండలానికి 50క్వింటాళ్ల కంది విత్తనాలు కేటాయించారన్నారు. కొర్ర విత్తనాలు 3వ రైతుభరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ తదితరులున్నారు.

## అర్బీకే పశువైద్యశాల అకస్మిక తనిఖీ

**అవుకు, జూన్ 18, ప్రభాతవార్తః** అవుకు మండంలోని చెన్నంపల్లి, చనుగొండ్ల, ఆర్బీకే కేంద్రాలను మరియు అవుకు పట్టణంలోని పశువైద్యశాలను బనగానపల్లి అసిస్టెంట్ డా.మారుతీ సహకారం మంగళవారం అకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్యసిబ్బంది సమయ పాలన పాటించాని సత్ప్రవర్తనతో విధులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.



## త్వరలోనే నియోజకవర్గానికి నూతన ఇంఛార్జ్ నియామకం



**మంత్రాలయం,జూన్ 18,ప్రభాతవార్త:** త్వరలోనే మంత్రాలయం నియోజకవర్గానికి నూతన ఇంఛార్జ్‌ను పార్టీ అధిష్టానం నియామకం చేపట్టాలని జిల్లా నాయకులను కోరినట్లు జనసేన పార్టీ నాయకులు అనుమేష్,రామాంజి,గణేష్,యేసేపులు అన్నారు.మంగళవారం మండలకేంద్రమైన కోసిగిలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్‌ను పార్టీ అధిష్టానం నేటివరకు నియమించలేదన్నారు.త్వరితగతిన పార్టీ ఇంఛార్జ్‌ను నియమించి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా నాయకులను కోరామన్నారు.త్వరలోనే పార్టీ బలోపేతానికి మండల,గ్రామస్థాయి కమిటీలను నియమిస్తామన్నారు. ఎన్‌డిఏ కూటమిలో భాగంగా పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ 21 ఎంఎల్‌ఏ సీట్లకు 21,2 ఎంపి సీట్లకు రెండు మొత్తం 100 శాతం విజయం సాధించామన్నారు.పవన్‌కళ్యాణ్ వ్యక్తికాదు ఓ శక్తి అని సాక్షాత్తు ప్రధాని మోడీ పేర్కొనడం గర్వించదగ్గ విషయమన్నారు.రాష్ట్ర అభివృద్ధి ఎన్‌డిఏ కూటమితోనే సాధ్యమవుతుందన్నారు.ఈ కార య్క్రమంలో జనసేన నాయకులు మారెప్ప.ఈరన్న, ఉమేష్,రాంబాబు, వీరేష్,ఉదయ్,మహమ్మద్,మల్లికార్జున,ఆనంద్,ఆకాష్,బజారి,మోజస్,సురేష్,రాజేష్,నాగరాజు,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చెరుకులపాడులో శిలాఫలకం ధ్వంసం

**వెల్దుర్తి,జూన్18,ప్రభాతవార్త :**



మండలంలోని చెరుకులపాడు గ్రామ సమీపంలో హంద్రీనదిపై బ్రిడ్జి ఏర్పాటుకై అధికారులు శిలాఫలాకాన్ని ఏర్పాటుచేశారు.గత ప్రభత్వ హాయంలో ఏర్పాటుచేసిన ఈ శిలాఫలకాన్ని అప్పటి ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.అయితే మంగళవారం గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో ఆ శిలాఫలకం ధ్వంసం అయ్యింది.

## చదరంగం సాధనతో మేధాశక్తి పెంపు

**- జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు**

**కర్నూలు హాస్పిటల్, జూన్ 18, ప్రభాతవార్తః** విద్యార్థులు క్రమం తప్పకుండా సాధన చేస్తే మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు అన్నారు. కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం అధ్వర్యంలో నగరంలోని అవుట్‌డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన చదరంగం జిలా ్లస్థాయి పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈసందర ్భంగా భూపతిరావు మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కోసం ప్రతిఒక్కరు క్రీడల్లో సాధన చేయాలని పిలుపునిచ్చారు. అనతరం జిల్లా చదరంగం సంఘం ప్రధాన కార్యదర్శి మంచికంటి నందకిశోర్ మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగాతీసుకొని పోటీల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో డిఎస్సీ సిబ్బంది శేషపని, అసోసియేషన్ సభ్యులు ఇమామ్, హుస్సేన్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలంటే అతనికి మక్కువ

**వెల్దుర్తి, జూన్18, ప్రభాతవార్త**

మొక్కలంటే అతనికి మక్కువ ఎక్కువ సెలవుల్లో సైతం బడికి వచ్చి వాటికి నీరు పోసి,పోయించి వెళ్తున్న దృశ్యం మండల కేంద్రమైన వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాలలో మనకు కనిపిస్తుంది.అతను ఎవరో కాదు ఆ పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మయ్య.పాఠశాల అభివృద్ధిపనులను సైతం తనకు వీలు దొరికనప్పుడల్లా దగ్గరుండి చూసుకునేవాడు.అదేవిధంగా ఇటీవల పాఠశాల ముందు నాటిన ఒక మొక్క విరిగిపోతుండడాన్ని గమనించి దానికి తను స్వయంగా ప్లాస్టర్ వేసి,నీరు పోసి బ్రతికించాడు.విద్యార్థులకు తన క్లాసులో పదే పదే మొక్కలు పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అని అవగాహన కలి ్పస్తుంటాడు.ఈ ఉపాధ్యాయుడును అందరు ఆదర్శంగా తీసుకొని మొక్కలను పెంచి కాలుష్య కోరల నుంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత మనందరిపైనా ఉంది.

## గిరిజన లంబాడీలను నేటి ప్రభుత్వమైన ఆదుకోవాలి

**కర్నూలు విద్య, జూన్ 18, ప్రభాతవార్తః** మైదాన ప్రాంత గిరిజన లంబాడీలను నేటి ప్రభుత్వమైన ఆదుకోవాలని గిరిజన లంబాడ నాయకుడు ఆర్ యోగేష్ నాయక్ అన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గిరిజన ప్రజలను నమ్మించి మోసం చేసిందని గిరిజనుల అభివృద్ధికి ఏర్పడిన శాఖ గిరిజన సంక్షేమశాఖ అలాంటి శాఖలను గత ప్రభుత్వం విస్మరించింది. గిరిపుత్రిక కళ్యాణ పథకం కానీ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్, బ్యాంకు లింకేజుడు స్కీమ్ గానీ, అంబేద్కర్ విదేశీ విద్య పథకం, ఎన్‌ఎఫ్‌డిసి స్కీమ్, ఎంఎంఎస్ స్కీమ్ ఇలా చెప్పుకుంటూ పోతే గిరిజన శాఖను గత ప్రభుత్వం పాతాళానికి అణిచివేసిందన్నారు. గిరిజన తాండాలను ప్రతే ్యక రెవెన్యూ గ్రామ పంచాయితీలుగా చేయడంలో, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, రోడ్డు, మురికి కాల్వలు, మంచినీటి శుద్ధ జలకేంద్రాలు, గిరిజన రైతులకు పోడు వ్యవసాయ భూములు గానీ, వాటికి పట్టాలు గానీ ఏది అందించలేదన్నారు. ట్రైకర్ దా ్వరా వచ్చిన నిధులని నిర్వీర్యం అయిపోయాయి. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వమైనా గిరిజనుల గురించి, గిరిజన రైతులు, యువకుల గురించి వారి అభివృద్ధికై అలోచించి పారదర్శకంగా పాలన అందించాలని కోరారు.

## ఆత్మహత్యలు ఆరంభం..!



**(మొదటి పేజీ తరువాయి ) :** ఎవరు కొనేవారు ముందుకు రావడం లేదు. ఎందుకంటే ఇక్కడ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే తాము కొన్న ధర కన్నా ప్రభుత్వం నిర్ణయించిన ధర తక్కువ అవుతుందని కొనేవారు ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన అధికమయ్యింది. రైతులకు పొలాలను చూసి పుట్టే అప్పులు ఆగిపోయాయి. ఇళ్లల్లో పెళ్లిళ్లు, శుభకార్యాలు, పిల్లల చదువులు, ఇలా పొలాలు అమ్మి గట్టెక్కాల్సిన పనులన్నీ నిలిచిపోయాయి. కారణం రిజర్వాయర్ రాబోతుందని, పొలాలు కొనేవారు కరువయ్యారు. ఒకవేళ పొలాలు కొనడానికి ముందుకు వస్తున్న అతి తక్కువ ధరకు అడగడంతో రైతుల పొలాలు అమ్మి నష్టపోలేక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. మరి ఈ సమస్యకు పరిష్కారం ఎక్కడ? ఎలా లభిస్తుంది. ఎందుకంటే గతంలో అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్‌కు దాదాపు 3600 ఎకరాలు రైతులు ఇచ్చారు. ఇప్పుడు ఈ రిజర్వాయర్ కోసం నాలుగైదు గ్రామాలు ముంపునకు గురవడంతో పాటు వేలాది ఎకరాలు సారవంతమైన పొలం కోల్పోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న సారవంతమైన పొలం రిజర్వాయర్‌కు పోతే మా బతుకులు నీటిపాలు అవుతాయని రైతులు వాపోతున్నారు. శ్రీశైలం ముంపునకు పొలాలు కోల్పోయిన రైతులకు సరైన నష్టపరిహారం అందక ఇప్పటికీ కోలుకోలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. మరోసారి సారవంతమైన పొలాలు వదులుకోవడానికి సిద్ధంగా లేమని రైతులు అంటున్నారు. ఇటీవల దేవనూరు గ్రామానికి చెందిన రైతు రఫీ తన అప్పు చెల్లించేందుకు తనకున్న పొలం అమ్మడానికి ప్రయత్నిస్తే రిజర్వాయర్ నిర్మాణణ జరగబోతుందనే కారణంతో పొలాన్ని అతి తక్కువ ధరకు అడడంతో పొలాన్ని అమ్ముకోలేక, అప్పు కట్టలేక చివరికి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి, తన ఊపిరిని వదులుకున్నాడు. దీనికి పరిష్కారమార్గం లేదా... ఇక ఆత్మహత్యలే పరిష్కారం మార్గాలా... రిజర్వాయర్ నిర్మాణం లేదనే విషయం స్థానికులకు నమ్మకం కలిగించే వారు ఎవరు, నమ్మకం కలిగించే వారు అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ ఒక ప్రకటన చేయాలి. జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా గ్రామాల్లో పర్యటించి ఈ ప్రాంతంలో ఎలాంటి రిజర్వాయర్ నిర్మాణణ జరగడంలేదని ప్రకటన చేయాలి. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై కదలాలంటే నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్పందించి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వివరించాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యే అడుగు ముందుకు వేసి, జిల్లా కలెక్టర్ ప్రకటనతో ఇక్కడ పరిస్థితులు మారి రైతుల ప్రాణాలు నిలిపిన వారవుతారు. ఎన్నో కుటుంబాలు బజారున పడకుండా కాపాడిన వారవుతారు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో వేచి చూద్దాం.

## యువకుడుపై.. కత్తితో దాడి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తెలంగాణ రాష్ట్రంలోని హైద్రబాద్ నగరంలో వ్యాపారం ముగ్గించుకోని తిరిగి ఆత్మకూరుకు వస్తున్న క్రమంలో ముర్తుజావలి, ఫరుక్ అనే యువకులు ఇద్దరు ఒకరికి ఒక్కరు గొడవ పడ్డారు. ఈ విషయాని తన స్నేహితుడైన ఖాదర్‌వలికి ముర్తుజా తెలపడంతో కురుకుంద గ్రామంలో నివాసం ఉంటున్న ఫరుక్ నా స్నేహితుడుని ఎందుకు బెదరింపులకు గురి చేస్తున్నావని ఫరుక్‌ను ప్రశ్నించగా ఖాదర్‌వలితో నీకు దమ్ము దైర్యం ఉంటే కురుకుందరా మాట్లాడుకుందాం అని చెప్పగా వెంటనే ఖాదర్‌వలి, ముర్తుజాతో పాటు కలసి అతని స్నేహితులను తీసుకోని సోమవారం రాత్రి 10.30గంటల సమయంలో కురకుంద గ్రామానికి వెళ్లి ఫరుక్‌ను అడుగుతుండగానే నన్నే ప్రశ్నిస్తావా అంటూ ఖాదర్‌వలిని కత్తితో ఎడమ రొమ్ముపై పోడవగా అతనికి రక్తగాయం కావడంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు అర్బన్ సిఐ లక్ష్మీనారాయణ మృతి చెందిన ఖాదర్‌వలి మృతదేహాని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిమిత్తం ఖాదర్‌వలి తండ్రి మాలిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు.

**యువతకు తల్లిదండ్రులు బుద్ధి చెప్పకపోతే పోలీసుల చట్టాలు తప్పవు..** సిఐ లక్ష్మీనారాయణ... ఆత్మకూరు మండల పరిధిలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు యువకులను తమ తల్లిదండ్రులు అదుపులో పెట్టకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠినమైన చట్టాలు తప్పవని ఆత్మకూరు అర్బన్ సిఐ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కురుకుంద గ్రామంలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకోని తమ పిల్లలు చేతికి వచ్చి కళ్లముందరనే చెడు అలవాట్లకు బానిసలుగా మారీ రౌడి యిజంను ప్రోత్సాహిస్తే తప్పనిసరిగ్గా చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. 14 నుంచి 25 సంవత్సరాల వయస్సులో యువకులు రోడ్లపై పంట పొలాల సమీపంలో రాత్రివేళ సమయంలో అనుమతులు లేని ప్రదేశాలలో మద్యం సేవించి పోలీసులకు పట్టుబడితే తప్పని సరిగ్గా శిక్షణ తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు.

## ఫీజుల.. మోత..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కేవలం పాఠశాల అన్న పేరు మాత్రమే బోర్డుపై రాయాలి. విద్యాహక్కు చట్టం మేరకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకే కేటాయించాలి. లాటరీ ద్వారా ఎన్నికైన విద్యార్థులు ఆ పాఠశాలలో 8వ తరగతి వరకు చదువు కొనసాగించాలి. పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫాం తదితరాలు ఉచితంగా పాఠశాల వారే ఇవ్వాలి.ఇందుకు అయ్యే ఖ ర్చు మొత్తం ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ఇస్తుంది. జిల్లాలో ఈ నిబంధనలు పాటించని పాఠశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో పలు ప్రమాదాలు జరిగి విద్యార్థులు మరణించినప్పటికి తూతూ మంత్రంగా ఉన్నతాధికారులకు నివేధికలు ఇచ్చిన సందర్భాలు కోకోళ్ళలుగా ఉన్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మారింది కనుక ఈ ఏడాది అయినా విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న నారా లోకేష్ ఫీజుల దోపిడికి నియంత్రణ చేసి అయా జిల్లాల్లోని విద్యాశాఖాధికారులపై చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని ఎమ్మెల్యేకు వినతి

**ఆదోనిలీగల్, జూన్18, ప్రభాతవార్త;** పట్టణంలోని ఆర్ఆర్లఏబర్ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కేవలం నలుగరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, అదనంగా 16 మంది ఉపాధ్యాయులను నియమించాలని ఫెడరేషన్ కమిటీ ఉపాధ్యక్షురాలు బోయ జ్యోతి, కల్లుబావి రాజు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిని కోరారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ కమిటీ ఉపాధ్యక్షురాలు బోయ జ్యోతి, కల్లుబావిరాజు మాట్లాడుతూ మా పాఠశాలలో 850 మంది విద్యార్థులు గతేడాది చదివేవారన్నారు. వారిలో ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో మా స్కూల్ పట్టణంలోనే మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ఈ యేడాది 250 మంది దాకా అడ్మిషన్లు అయ్యే అవకాశం ఉందని, నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉండడంతో విద్యార్థులు చదువులో వెనకబడే పరిస్థితి నెలకొందన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతుందని, వాటిని పూర్తి చేయించి, త్వరగతా ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విజయ్, వీరేష్, రామకృష్ణ, ఈరన్న, రవి తదితరులు పాల్గొన్నారు.



## దహనవాటిక నిర్మాణానికి వచ్చిన రూ.1కోటి30లక్షలు ఏమయ్యాయి..!

**ఆదోని, జూన్ 18,ప్రభాతవార్త**

దహనవాటిక నిర్మాణానికి వచ్చిన రూ.1కోటి30లక్షలు ఏమయ్యాయని కెజీబియస్ రాష్ట్ర కన్వీనర్ యండి ఆనంద్‌బాబు,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బి తిక్కప్ప,ఎన్‌జి కృష్ణ,ఉపాధ్యక్షులు యువరాజులు ప్రశ్నించారు. మంగళవారం కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని హిందూ స్మశాన వాటికను పరిశీలించి స్మశానంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం కారణంగా పట్టణంలో అనేక రకాల సమస్యలు పేరుకుపోయాయన్నారు. బతికున్నప్పుడు భరించే సమస్యలు ఒకటైతే చనిపోయాక పూడ్చే స్మశానంలో సైతం సమస్యలు తప్పడం లేదన్నారు. స్మశానంలో నూతన దహనవాటిక నిర్మాణం కోసం వచ్చిన రూ.1కోటి30లక్షల నిధులు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. గ్యాస్‌తో బర్నింగ్ చేసే నూతన దహన వాటిక నిర్మాణ పనులు బేస్ మట్టం లెవెల్‌లోనే ఆగిపోవడమేమిటన్నారు. లక్షలు పెట్టి తెచ్చిన బర్నింగ్ మిషన్,బాయిలర్లకు ఎండకు,వానకు తడుస్తూ తప్పుపట్టిపోతున్నాయన్నారు. స ్మశానంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండ రక్షణ కల్పించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెజీబియస్ నాయకులు వీరేష్,తాయన్న, మారయ్య,మునిస్వామి,నాగ శేషులు,మద్దిలేటి,శ్రీరాములు,ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన

**పాములపాడు, జూన్ 18, ప్రభాతవార్తః** ఖరీఫ్‌లో సాగుచేసే మొక్కజొన్న, సోయచిక్కుడు, మినుము, కంది, వరి పంటల్లో యాజమాన్య పద్ధతులపై జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారిని హేమలత రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రమైన పాములపాడు రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ పంటల్లో సాగు సమాయత్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలను అనుసరించి ఎరువుల వాడకం చేపట్టాలని తెలిపారు. సమగ్ర పోషకయాజమాన్యంలో భాగంగా పంటల సాగుకు ముందు పచ్చిరొట్టెల వాడకం చేపట్టాలని వివరించారు. అంతేకాకుండా వరిసాగులో జింకు, ఇనుము, మ్యాంగనీస్ వంటి సూక్ష్మదాతు లోప లక్షణాలు వాటి నివారణ చర్యల గురించి పేర్కొన్నారు. అలాగే పత్తిపంటలో అశించే గులాబిరంగు కాయతొలుచు పురుగు యాజమాన్యపద్ధతులపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వర్‌రెడ్డి, వ్యవసాయ సహాయకురాలు గాయత్రి, ఎంటి ఇలియాస్‌లు పాల్గొన్నారు.



# స్వరూపానందస్వామి భద్రతకు నెలకు రూ.20 లక్షల ప్రభుత్వ ధనమా ?

**- రాష్ట్రంలో పేరున్న, ఆదరణ ఉన్న స్వాములకు లేని భద్రత ఈయనకు ఎందుకు?**

**- సెక్యూరిటిని తొలగించడానికి ప్రభుత్వం అదేశాలు**

**నంద్యాల, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధిః** అధ్యాత్మిక స్వామిగా గాక రాజకీయ స్వామిగా, ఫైరవీల స్వామిగా పేరుగాంచిన చినముషిడివాడ శారదాపీఠం స్వరూపానందకు వైసీపీ ప్రభుత్వం కల్పించిన కేటగిరి స్థాయి భద్రత తొలగిపోనుంది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అస్థాన గురువుగా పేరుపడిన స్వారూపానంద వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ రేంజ్‌లో రెచ్చిపోయారు. ఆయన అక్రమాలపై అన్యాయాలపై విచారణకు సిద్దమవుతున్న కూటమి ప్రభుత్వం అందులో భాగంగా ముందుగా భద్రతను తొలగించనుంది. నలుగురు గన్‌మెన్లు, ఆరుగురి సిబ్బందితో పికెట్. రాజు తలుచుకొంటే అన్నట్టుగా జగన్ ప్రభుత్వంలో ఎచ్చులకు పోయి నలుగురు గన్‌మెన్లు, ఆరుగురు సిబ్బందితో స్వరూపానంద పెందుర్తి పీఠం వద్ద పికెట్ పెట్టించుకొన్నారు. 24 గంటలు వీరు ఇక్కడ కాపలాకా చేయాల్సిందే. ఒక ఎస్ఐ ఈ పికెట్ ఇంచార్జిగా వుండి పర్యవేక్షిస్తారు.దీనికి అదనంగా ప్రోటోకాల్‌కారు (బుగ్గకారు) ఉంటుంది.

# శ్రీశ్రీ దస్తగిరి స్వామి దర్గాకు రూ.లక్ష విరాళం..!



**తుగ్గలి, జూన్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో శ్రీశ్రీ దస్తగిరి స్వామి దర్గాకు ఆ గ్రామ టిడిపి నాయకుడు పెదసాని రామానాయుడు మంగళవారం రూ.లక్ష విరాళం గ్రామపెద్దల సమక్షంలో అందచేశారు. ఈ సందర్భంగా పెదసాని రామానాయుడు మాట్లాడుతూ ఎద్దులదొడ్డి గ్రామంలో దస్తగిరి స్వామి దర్గా ఎంతో పవిత్రమైందన్నారు. పవిత్రమైన దస్తగిరి స్వామి దర్గా వద్ద నబీసాహెబ్‌కు చెందిన ఖాళీస్థలం ఉండేదని అయితే ఆ స్థలాన్ని సంబంధించిన నబీరసూల్‌కు తన సొంత డబ్బులు రూ.లక్ష ఇచ్చి ఆ స్థలాన్ని దస్తగిరి స్వామి దర్గాకు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే గ్రామ పెద్దలు,గ్రామస్తుల సహకారంతో దర్గాకు కాంపౌండ్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదసాని కుటుంబ సభ్యులు,గ్రామపెద్దలు కోతి రామాంజనేయులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మహిళకు హోంమంత్రి పదవి ఇవ్వడం పట్ల హర్షం

**:- సిఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నరవ శశిరేఖ**



**పెద్దకడుబూరు, జూన్ 18, ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితకు రాష్ట్ర హోం శాఖను సిఎం చంద్రబాబునాయుడు అప్పగించడం పట్ల తెలుగు మహిళ అధికార ప్రతినిధి నరవ శశిరేఖ హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో విలేకర్లతో మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వంగలపూడి అనితకు హోంమంత్రి పదవిని ఇచ్చి గౌరవించిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కిందన్నారు. మహిళా హోంమంత్రి ఆద్వర్యంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలన్నారు. మినిస్టర్‌గా అనిత సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర మంత్రిగా భాద్యతలు స్వీకరించిన అనితకు అభినందనలు తెలిపారు.

# మహిళలకు ఉచిత బ్యూటీషన్ కోర్సు శిక్షణ

**కర్నూలు రూరల్, జూన్ 18, ప్రభాతవార్త :** రాజ్‌కుమార్ ఫౌండేషన్ ఆద్వర్యంలో 18సం॥ల నుండి 45సం॥ల వయసు కలిగిన మహిళలకు ఉచిత బ్యూటీషన్ కోర్సులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు బి రత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రం చిన్నటేకూరు గ్రామంలోని మా స్వగృహంలో నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా వారి స్వశక్తితో ఎదగాలన్నదే రాజ్‌కుమార్ ఫౌండేషన్ సంస్థ ఆకాంక్ష అని అందువలన మహిళలు ఈ ఉచిత బ్యూటీషన్ కోర్సును వినియోగించుకుని వారి జీవనోపాధిని ఈ రంగంలో అభివృద్ధి పరచుకోవాలని ఆమె తెలిపారు.

# తెలుగు మీడియంను కొనసాగించాలి

**- ఏపీటీఎఫ్ నాయకుల డిమాండ్**



**గడివేముల, జూన్18, ప్రభాతవార్త;** రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియంను కూడా కొనసాగించాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మానపాటి రవి, ఆవుల మునిస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక గడివేములలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో వారు మాట్లాడారు. వచ్చే సంవత్సరం మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను విద్యార్థులు కేవలం ఆంగ్ల మాధ్యమంలోనే రాయాల్సి ఉంటుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేద, దళితవర్గాల విద్యార్థులు తెలుగుమీడియం లేకపోవడం, ఇంగ్లీష్ మీడియంలో చదవలేక వారి భవిష్యత్ ఆగమ్యగోచరంగా తయారయ్యిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావునా ఇప్పటికైనా ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియంను కొనసాగించాలని వారు డిమాండ్ చేశరు. ప్రస్తుత విద్యాశాఖ మంత్రి యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ప్రాథమిక విద్యావ్యవస్థ నాశనం కావడానికి కారణమైన జీవోనంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలని, అలాగే ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనాన్ని రద్దు చేసి ప్రాథమిక విద్యను కాపాడాలని వారు కోరారు. తల్లికి వందనం పథకాన్ని కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలని, పాఠశాల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలన్నారు. గతేడాది నుంచి నిధులు లేక హెచ్‌ఎంలు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 28 వేల ఉపాధ్యాయ పోస్టులను డీయస్సీ ద్వారా భర్తీ చేయాలన్నారు. 5 సంవత్సరాల నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ లేనందు వల్ల నిరుద్యోగులకు వయోపరిమితిని పెంచాలన్నారు. ఉపాధ్యాయుల బోధనకు ఆటంకంగా మారిన వివిధ రకాల యాపలను రద్దు చేసి కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. అలాగే మున్సిపల్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు పదోన్నతులను, బదిలీలను చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.ప్రతాపరెడ్డి, ఎల్.బాలస్వామి, రాష్ట్ర కౌన్సిలర్లు ఎ.నాగన్న, ఎస్.మహబూబ్‌బాషా, ఎస్.బాలవెంకటేశ్వర్లు, బి.రాంపుల్లారెడ్డి, చంద్రశేఖర ఆచారి, నాగయ్య, మల్లికార్జునయ్య, శ్రీరాములు, జిల్లా మహిళా ప్రతినిధి యు.కవిత, ఎన్.లక్ష్మిదేవి, ఆదిశేషమ్మ, పుష్పకుమారి, కోమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు వసూలు

**తుగ్గలి, జూన్ 18, ప్రభాతవార్త :** మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థలు అడ్డు అదుపు లేకుండా అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయని,అధిక ఫీజులను అరికట్టడంలో మండల విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని,దీంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతుందని పలు విద్యార్థి సంఘాలు,విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రేకుల షెడ్లలో,చిన్న చిన్న రూముల్లో పాఠశాలలు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులను అక్రమంగా వసూలు చేస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలో కనీస ప్రమాణాలు పాటించక ఒక్కొక్క తరగతి గదిలో అధిక సంఖ్యలో పిల్లల్ని కూర్చోబెట్టడం,అధ్యాపకులకు సరియైన విద్యార్హతలు లేకుండా భోదిస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ కరువవడంతో విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేటు విద్యాసంస్థలపై, విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# నేడే ఐటిఐల ప్రవేశాలకు కౌన్సిలింగ్ - ర్యాంకుల అధారంగా....




**నంద్యాల విద్య, జూన్ 18, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐ కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి నేడు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మెరిట్ అధారంగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఈనెల 19 నుంచి 21 వరకు మూడు రోజుల పాటు కౌన్సిలింగ్ ఉంటుంది. రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కౌన్సిలింగ్‌నిర్వహిస్తారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు పదవతరగతి మార్కుల జాబితా, టీసీ, స్టడి, కులధృవీకరణ, అధార్‌కార్డు, ఒరిజినల్స్‌తో పాటు ఫోటో కూడ తీసుకుపోవాలి. ఈ ఐటిఐ కోర్సులో చదివిన తరువాత విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు దాటగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందడానికి ఐటిఐ చక్కటి మార్గంగా ఉంటుందన్నారు.

# స్త్రీనిధి కింద లోన్ మంజూరు



**పత్తికొండ, జూన్ 18, ప్రభాతవార్త :** గురు రాఘవేంద్ర గ్రామైక్య సంఘానికి స్త్రీ నిధి కింద లోన్ మంజూరైనట్లు వెలుగు ఏపిఎం మధుబాబు మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు వెలుగు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ లోన్‌లు మంజూరు కావడం వల్ల గ్రామైక్య సంఘాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గురు రాఘవేంద్ర గ్రామైక సంఘానికి రూ.1లక్ష మంజూరైనట్లు తెలిపారు. సభ్యురాలు ఓబులమ్మ పేరు మీద ఈ లోన్ మంజూరైందన్నారు. ఈ లోన్ మంజూరు కావడంతో వినాయక బొమ్మల తయారీ చేయడం జరుగుతుందని ఓబులమ్మ తెలిపారు. చంద్రబాబు హయాంలోనే వెలుగు డిపార్ట్‌మెంట్ ఏర్పడిందని దీంతో మహిళలు గ్రూపులుగా తయారై చిన్న పరిశ్రమలు ద్వారా అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది,బుక్ కీపర్ల తాలుక ప్రెసిడెంట్ బ్రహ్మయ్య తదితరులున్నారు.

# నిత్యన్నదాన వితరణకు ఇరువురు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్18, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు గుంటూరు వాస్తవ్యులు శ్రీ సదృష్య ఓ కోన్నార్,కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లను విరాళమును పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు.అదే విధంగా నెల్లూరు వాస్తవ్యులు పోలయ్య అనుదాత రూ.1,00,000/-ల విరాళమును పర్యవేక్షకులు మధుసూదన్‌రెడ్డికి అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం ఇరువురు దాతలు విరాళంను విడివిడిగా అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

# అనారోగ్యంతో కార్యకర్త మృతి - పరామర్శించిన టీడీపీ నాయకులు సతీష్ నాయుడు, సురేష్‌నాయుడు



**కౌతాళంరూరల్, జూన్18, ప్రభాతవార్త;** మండలంలోని పొదలకుంట గ్రామంలో టీడీపీ గ్రామ సర్పంచ్ రంగస్వామి బంధువు, టీడీపీ సీనియర్ కార్యకర్త గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య కుమారులు సతీష్ నాయుడు, సురేష్‌నాయుడు గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యకర్త మృతి బాధాకరమని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకకులలు హాల్వి సిద్ధప్ప, సతీష్‌నాయుడు, శివ చూడి, నాగరాజు, గ్రామ నాయకులు రంగస్వామి, అల్లయ్య, మహాదేవ, ఉసేని, అంబరేష్, విరుపాక్షి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకుని రైతుల అస్తులను కాపాడిన ముఖ్యమంత్రి



**కోవెలకుంట్ల, జూన్ 18, ప్రభాతవార్త :** ఎన్నికల సమయం రైతులకు ఇచ్చిన మాట ప్రకారము ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రైతులు అస్తులను కాపాడని కోవెలకుంట్ల బార్ అసోషియేషన్ అభిప్రాయ పడింది. మంగళవారము బార్ అసోషియేషన్ అద్యక్షులు కె.శ్రీనివాసులు అద్యక్షతన కోర్డు బయట సమావేశము నిర్వహించారు. ఇందులో సీనియర్ లాయర్లు సాయికృష్ణమూర్తి(లాయరుబాబు)జియల్ నరసింహులు,ప్రేమనాదు, మదుసూదనరెడ్డి, బాలమురళీకృష్ణ తిరుపతయ్య,కాశీంసాహెబ్, మల్లికార్జునరెడ్డి,జూనియర్లు రమేన్ శ్రీకాంత్ ,చంద్రుడుసంఘం కార్యదర్శి ఓబులేసు, ఉపాద్యక్షులు తిరుపాలు, ఉపకార్యదర్శి.డి.శేఖరు, కోశాదికారి నాగశేషుపాల్గొన్నారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టి అద్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి అయిన నారాచంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకుని రైతుల అస్తులను కాపాడని చెప్పారు. అందుకు బార్ అసోషియేషన్ తరుపున కృతజ్ఞతలు చెప్పారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి



**బేతంచెర్ల ,జూన్ 18, ప్రభాతవార్త:** పట్టణంలోని హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు సాయి కంప్యూటర్స్ ట్రైనింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని సాయి కంప్యూటర్స్ అధినేత దస్తగిరి మంగళవారం కోరారు. పదవ తరగతి పాసైనా విద్యార్థిని, విద్యార్థులతోపాటు నిరుద్యోగ యువతీ యువకులు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన కోరారు. ఆసక్తి కలిగిన వారు జూన్ 30వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# నందీశ్వర స్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్18, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణం లోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

# శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్18, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా)నిర్వహించబడింది.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# గో హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**కర్నూలు విద్య, జూన్ 18, ప్రభాతవార్తః** ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరు దైవంగా భావించే గోమాతను అక్రమంగా తరలిస్తు వధిస్తు కేవలం హిందువుల మనోభావాలను దెబ్బతీయాలని పైశాచికానందాన్ని పొందుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది. ప్రతినిత్యం గోవధ జరుగుతున్నప్పటికి అడ్డుకోవాలని సంబంధిత అధికారులకు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, అనేక ధార్మిక సంస్థలు ఎన్నిసారు వినతిపత్రాలు సమర్పించినా నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం దేనికి సంకేతం అని విశ్వహిందూ పరిషత్ ప్రశ్నిస్తుందని విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ మాట్లాడుతూ అడపా దడపా బజరంగ్ దళ్ కార్యకర్తల సమాచారం మేరకు పోలీసు వారు కొన్నిచోట్ల ఈ అక్రమ గోవధను అడ్డుకున్నప్పటికి మరికొన్నిచోట్ల సమాచారం ఇచ్చిన వారిని బైండోర్ కేసుల పేరిట వేధిస్తున్న పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో గోవధ జరగకుండా ప్రత్యక్ష ఉద్యమాలు చేస్తామని విశ్వహిందూ పరిషత్ హెచ్చరిస్తుంది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ సేవా కన్వీనర్ గురుమూర్తి, విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, జిల్లా సహకార్యదర్శి జి గిరిబాబు, నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి, బజరంగ్ దళ్ సాప్తాహిక్ మిలన్ కన్వీనర్ సాయిరామ్, జిల్లా కోశాధికారి అయోధ్య శ్రీనివాసరెడ్డి, సత్తివేలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలక్షేత్ర పాలకుడికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్18, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ,బిల్వోదకం, గందోధకం,పుష్పోదకం,శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

# హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం



**దేవనకొండ, జూన్ 18, ప్రభాతవార్త :** దేవనకొండ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసి అనారోగ్యంతో మృతిచెందిన హోంగార్డు శ్రీనివాసులు కుటుంబానికి గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు కలిసి రూ.50వేలు ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందచేశారు. రూ.50వేల నగదు, నిత్యావసర వస్తువులు సిఐ శ్రీనివాసులు చేతుల మీదుగా భాదిత కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది దస్తగిరి,టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# ప్రవర్తన నియమావళిపై అవగాహన పెంచుకోండి

## -జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి



**నంద్యాల, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధిః** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన నియమావళి, సిసిఏ, కండక్ట్ రూల్స్‌పై ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి కలెక్టరేట్ సిబ్బందిని అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో సిసిఏ రూల్స్, కండక్ట్ రూల్స్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని సిబ్బందికి పలు సూచనలు జారీచేశారు. జిల్లా రెవిన్యూ అధికారి ఏ పద్మజ, అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, సిసిఏ రూల్స్, కండక్ట్ రూల్స్‌పై పూర్తిస్థాయి అవగాహన కల్పించుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగి తమ విధుల్లో విరుద్ధంగా ప్రవర్తించి అతిక్రమించిన యెడల ఎలాంటి చర్యలు తీసుకోవాలి, విచారణ ఎలా చేయాలి అనుసరించాల్సిన విధి విధానాలపై క్షుణ్ణంగా తెలుసుకొని ఫైళ్ళను సరుగ్లేట్ చేస్తే పై అధికారులకు ఇబ్బందులుండవని ఆయన సూచించారు. గతంలో సిసిఏ రూల్స్ అతిక్రమించిన సిబ్బందికి విధించిన క్రమశిక్షణ చర్యల దస్త్రాలను పరిశీలించుకోవాలన్నారు. సిసిఏ రూల్స్, కండక్ట్ రూల్స్‌పై సెక్షన్‌కు కేసు స్టడీ ఇచ్చి దానిపై నివేదికలు తెప్పించుకోవాలని డిఆర్వోను జేసి అదేశించారు. ప్రతి ఉద్యోగి హాజరు వేళలు, హాజరు రిజిష్టర్ కార్యాలయానికి అలస్యంగా హాజరవుట పని వేళల్లో కార్యాలయాన్ని వదలి వెళ్లిపోవుట, యాధృచ్ఛిక సెలవు, నిర్వహించాల్సిన రిజిష్టర్లు తదితర ప్రాధమిక సూత్రాలు తెలిసి ఉండాలన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## - విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ; ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోనిటౌన్, జూన్18, ప్రభాతవార్త;** ప్రభుత్వం అందిస్తున్న అవకాశలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పేర్కొన్నారు. మంగళవారం ఆదోని పట్టణంలోని ఆర్‌ఆర్‌లేబర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, ఊష్, యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్ ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఉన్నత చదువులు చదువుకుని లక్ష్యాన్ని సాధించాలన్నారు. అనంతరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్ బహుమతులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశరు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి మల్లప్ప, హెచ్‌ఎం రమేష్, ఎంఈఓ, హెచ్‌ఎంలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సమస్య లేకుండా చూసుకోవాలి

## ; ట్రాఫిక్ సీఐ మంజునాథ్

**ఆదోనిటౌన్, జూన్18, ప్రభాతవార్త;** పట్టణంలో అనవసరంగా ట్రాఫిక్ సమస్యలను దుకాణదారులు సృష్టించవద్దని ట్రాఫిక్ సీఐ మంజునాథ్ సూచించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో భీమాస్ సర్కిల్ నుంచి ఓల్డ్ బ్రిడ్జి వరకు ఉన్న దుకాణాల యజమానులకు సమావేశం ఏర్పాటు చేశారు. పలు సూచనలు తెలియజేశారు. దుకాణాలకు వచ్చే కస్టమర్స్ వాహనాలను రోడ్డు మీద పార్క్ చేయించకుండా చూసుకోవాలన్నారు. దుకాణాల ముందు ఉన్న ఫుట్‌పాత్ స్థలాన్ని కూడా ఆక్రమించి బంకులు, తోపుడుబండ్లను పెట్టించడం వల్ల రహదారి మీద వెళ్లే ప్రజలకు, వాహనాలకు అంతరాయం కలిగి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దుకాణాల యజమానులు దుకాణం ముందు నో పార్కింగ్ బోర్డ్స్, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకుని వాహనాల రాంగ్ పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అవినీతి అధికారులను బయట పెడతా -ఎమ్మెల్యే బివి



**ఎమ్మిగనూరు, జూన్18ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్‌లో అక్రామాలతో కూరకోని పోయిందని వాటిని త్వరలో బయట పెడాతా అని శాసన సభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మార్కె యార్డ్‌ను సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశాని ఏర్పటు చేశారు. అధికారులతో వచ్చిన నీధులను ఏవిధంగా ఖర్చు పెట్టారు వాటి వివరాలు తెలపాలన్నారు. అదేవిధంగా కోవిడ్ పేరుతో కూరగాయల మార్కెట్‌లోని హోల్‌సేల్ వారిని ఇక్కడ ఇష్టం వచ్చినట్లు వారికి ట్రేడ్ లైసెన్స్‌లు ఇచ్చి వ్యాపారులు చేయిస్తున్నారని వాటి ద్వారా ఇక్కడ రైతులు మార్కెట్‌కు రావలసిన సరుకులుకు ఇబ్బందులకు గురివుంతుందని అలగే త్వరలో వరి పంటకు సంబందించిన సరకును కూడా ఇక్కడ అమ్మకాలు నిర్వహిస్తామని ఇలా జిల్లాలో ఎమ్మిగనూరుకు ప్రత్యేకత ఉందని కర్ణాటక, తెలగాణల నుండి ఇక్కడ అధిక సంఖ్యలు రైతులు వాపారులు చేసుకోవాడానికి వస్తుంటారని వారికి ఇక్కడ సరైన గిటుబాటు ధరలు ఉంటాయిని ఇలా అధికారలు గతంలో ఉన్న వారు వల్ల వారికి ఇబ్బందులు వస్తే రైతులు నష్టపోతారని కావున్నా త్వరలో వీటిపై ప్రత్యేక చర్యలు తీసుకోని ప్రక్షలన చేస్తమని ఎమ్యేలే తెలిపారు.

# ఫిషరీష్ యూనివర్శిటిలో డిప్లొమో కోర్సులు - ఈనెల 26 అఖరుతేది




**నంద్యాల విద్య, జూన్ 18, ప్రభాతవార్తః** ఏపీ ఫిషరీష్ యూనివర్శిటిలో డిప్లొమో కోర్సులకు ప్రవేశాలకు ఈనెల 26వ తేది అన్‌లైన్‌లో ధరఖాస్తులకు చివరితేదిగా నిర్ణయించినట్లు యూనివర్శిటి అధికారులు మంగళవారం తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో 55 సీట్లకు, అనుబంధ కళాశాలల్లో 440 సీట్లకు ప్రవేశాలు చేస్తున్నారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు అర్హులు. ఇంగ్లీషుమీడియంలో బోధన ఉంటుందని కోర్సు కాల వ్యవధి రెండు సంవత్సరాలు. వయసు ఈఏడాది ఆగష్టు 31 నాటికి 15 సంవత్సరాలు నిండి వుండాలి. గరిష్ట వయసు 22 సంవత్సరాలు. అన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలి. అలస్య రుసుంతో ఈనెల 29 వరకు ధరఖాస్తులు అన్‌లైన్‌లో చేయాలి. సర్టిఫికెట్‌ల ఎడిట్ అప్షన్ జూలై 2, 3 తేదిల్లో నిర్వహించబడతాయి. జూలై 6 నాటికి వెబ్ అప్షన్లతో నిర్ణయించబడతాయి. ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్శిటి వెబ్‌సైట్ ద్వారా తీసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# గాండ్ల కృష్ణుడు మృతి టిడిపికి తీరని లోటు

## - నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు, జూన్ 18, ప్రభాతవార్తః** వెంపెంట గ్రామ టిడిపి సీనియర్ నాయకులు గాండ్ల కృష్ణుడి మృతి తమ పార్టీకి తీరని లోటని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ భర్త టేకూరి గాండ్ల కృష్ణుడు అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మంగళవారం గాండ్ల కృష్ణుడి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ గ్రామంలో టిడిపికి పట్టు ఉన్న నాయకుడు గాండ్ల కృష్ణుడని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గుండాలనట్టు గ్రామంలో మృతిచెందిన గణ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షులు టేకూరి నాగేశ్వర్‌రావు, టిడిపి నాయకులు మాంఢ్ర శివానందరెడ్డి, హరినాథ్‌రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేశ్వర్‌రావు, గోవింద్, హరిసర్వోత్తమరావు, మాజీ ఎంపిటిసి లక్ష్మీకాంతరెడ్డి, కంభం మోహన్‌గౌడ్, ఆదిరెడ్డి, లెనిన్ బాబు, శేషు, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన 80కుటుంబాలు

**ఆదోని, జూన్ 18, ప్రభాతవార్త :** పట్టణంలోని టిడిపి ఇంచార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనాక్షినాయుడు సమక్షంలో వైసిపి నుండి టిడిపిలోకి 80కుటుంబాలు చేరాయి. మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప ఆద్వర్యంలో 60కుటుంబాలు, అడ్వకేట్ ఐసి రామకృష్ణ, వలి ఆ ద్వర్యంలో ఇంద్రానగర్ నుండి 20కుటుంబాలు టిడిపిలో చేరా రు. మీనాక్షినాయుడు వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# శ్రీమఠంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే



**మంత్రాలయం, జూన్ 18, ప్రభాతవార్త :** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకు నేందుకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనా గేశ్వరరెడ్డి మంగళవారం ఉదయం మంత్రాలయం వచ్చారు. వీరికి ముందుగా శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామదేవత మంచాలమ్మను, శ్రీరాఘవేంద్ర స్వామి మూల బృందా వనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులు స్వామి వారి శేషవస్త్రం కప్పి ఆశీర్వదించారు.

# పావన నరసింహస్వామి పాదాలను తాకిన సూర్యరశ్మి

## - ఘనంగా స్వాతినక్షత్ర వేడుకలు



**బనగానపల్లెరూరల్ , జూన్ 18, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి పావన నరసింహస్వామి ఆలయం నందు మంగళవారం స్వాతినక్షత్ర వేడుకలను వైభవంగా నిర్వహించారు. వేకువజామునే శ్రీ స్వామివారికి ఆకుపూజా, అభిషేకాలు, తులసీదళాలతో అర్చనలు, కుంకుమార్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు. అదే విధంగా శ్రీ స్వామివారి పాదాలను సూర్యరశ్మి తాకిందని ఆయన తెలియజేశారు. ఈ స్వాతినక్షత్ర వేడుకలను తిలకించేందుకు భక్తులు సుదూర ప్రాంతాలైన కర్నూలు, ప్రొద్దుటూరు, కడప, బెంగుళూరు నుంచి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వాతినక్షత్ర వేడుకలను వారు తిలకించారు. అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయం తరుపున అన్నదాన వితరణ గావించినట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, కుమార్, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులతో గాజులదిన్నె సందడే సందడి



**గోనెగండ్ల జూన్ 18 ప్రభాతవార్త**

బక్రీద్ పండగను పురస్కరించుకొని ముస్లీంలు పెద్ద ఎత్తున గాజులదిన్నె ప్రాజెక్టుకు విచ్చేశారు. గతంలో పర్యాటక కేంద్రంగా ఉండటంతో ఈ పండుగ సందర్భంగా ఆదోని, కర్నూలు, ఎమ్మిగనూరు, కోడుమూరు, దేవనకొండ, గోనెగండ్ల, ప్రాంతాల నుంచి పెద్దఎత్తున పర్యటకుతమ స్వంతవాహనాల్లో మహిళలు, పిల్లలు, యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పండుగా సందర్భంగా చేసి వంటకాలను తీసుకుచ్చి ప్రాజెక్టు లో బందువులు, స్నేహితులతో కలిసి విందుభోజనం చేశారు. అనంతరం ప్రాజెక్టు నీటిలో కొంతసేపు జలక్రీడలాడారు. సాయంత్రం తమ స్వంత గ్రామాలకు బయలు దేరారు. మంగళవారం ఉదయం నుంచి ప్రాజెక్టు ప్రాంతం సందడిగా మారిపోయింది.

# ప్రభాతవార్తకు స్పందన

**కొలిమిగుండ్ల, జూన్ 18, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలోని రైతుల పొలాల్లో స్థంబాలు కిందపడి తీగలు అడ్డంగా ఉన్నాయని గత నాలుగు రోజుల కిందట ప్రభాతవార్త పత్రికలో వచ్చిన వార్తకు స్పందించి విద్యుత్ అధికారులు గ్రామానికి చెందిన విద్యుత్ హెల్పర్ పొలం రైతులు గువ్వల కృష్ణారెడ్డికి తన పొలంవద్దకు పిలుచుకుపోయి కిందపడిన తీగలను, అడ్డంగా వున్న తీగలను తొలగించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీగలను తొలగించినట్లు గ్రామ రైతు కృష్ణారెడ్డి తెలిపారు. మరికొంత మంది రైతులు అందుబాటులో లేకపోవడంతో తీగలను తొలగించలేదని తెలిపారు.

# టిడిపిలోకి పెద్దకడుబూరు సర్పంచ్ రామాంజినేయులు..!



**పెద్దకడుబూరు, జూన్ 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామ వైసిపి సర్పంచ్ రామాంజినేయులు అధికార టిడిపి పార్టీలోకి వెళుతున్నట్లు తెలుస్తుంది. గత వారం రోజులుగా టిడిపి మండల నేత రమాకాంత్‌రెడ్డితో సర్పంచ్ కుటుంబ సభ్యుల సన్నిహితుల ద్వారా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఇంకా సర్పంచ్ పదవి రెండు సంవత్సరాలు ఉన్నందున గ్రామం అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో జరగాలంటే అధికార పార్టీ నాయకుల సహకారం అవసరమని భావించి టిడిపిలోకి వెళ్లేందుకు సర్పంచ్ మొగ్గు చూపుతున్నట్లు గ్రామంలో చర్చ జరుగుతుంది. మరోవైపు టిడిపిలోనే అదే సామాజిక వర్గానికి చెందిన కొంతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ రాకను వ్యతిరేకిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్పంచ్ టిడిపిలోకి చేరితే తమ ప్రాధాన్యత తగ్గుతుందని తాము పార్టీ కోసం అప్పటి నుండి కష్టపడిన వారు ఏమైపోవాలని గుసగుసలాడుతున్నట్లు తెలుస్తుంది. చివరికి సర్పంచ్ చేరే విషయం మండల నేత రమాకాంత్‌రెడ్డి నిర్ణయానికే వదిలిపెట్టాలని తమ నేత ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా కట్టుబడి ఉంటామని మరికొంతమంది టిడిపి నాయకులు మాట్లాడుతున్నట్లు చర్చ జరుగుతుంది. ఇప్పటికే సర్పంచ్ ద్వారా ముఖ్యమైన ఇద్దరు, ముగ్గురు వ్యక్తుల ద్వారా పార్టీలో చేరే విషయమై రమాకాంత్‌రెడ్డితో చర్చించారని అందరితో మాట్లాడిన తర్వాతే సర్పంచ్ రామాంజినేయులును చేర్చుకునే విషయమై ఆలోచిస్తామని టిడిపి నాయకులతో చెప్పినట్లు సమాచారం. సర్పంచ్‌తో పాటు మరికొంతమంది వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలోకి వస్తారని వస్తే ఎంతమంది వస్తారనే విషయమై టిడిపి నేతలు సమాచారాన్ని తెప్పించుకుంటున్నారు. అన్ని కుదరితే వారం రోజుల్లో సర్పంచ్‌తో పాటు తమ కుటుంబ సభ్యులు మరీ కొంతమంది వైసిపి నాయకులు టిడిపిలోకి చేరడం పక్కా అని తెలుస్తుంది. ఏదేమైనా పెద్దకడుబూరులో అధికార టిడిపిలోకి వలసలు ఊపందుకునే అవకాశం కనబడుతుంది. దీంతో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

# నేనింతే....

## - క్రిందిస్థాయి అధికారులంటే లెక్కలేదు? - పలువురు మంత్రి ఫరూక్ ఫిర్యాదు

**నంద్యాల విద్య, జూన్ 18, ప్రభాతవార్తః** జిల్లాలో నంద్యాల ఎమ్మెల్యేగా వున్న ఫరూక్ రాష్ట్రస్థాయిలో న్యాయ శాఖ, మైనార్టీ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నంద్యాలకు వచ్చిన సమయంలో జిల్లాస్థాయి అధికారులైన కలెక్టరు, ఎస్పీ, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనరుతో పాటు పలువురు జిల్లాస్థాయి అధికారులు గౌరవ ప్రదవంగా, సాంప్రదాయంగా, అనవాయితీగా వచ్చి కలిశారు. అయితే ఆ జిల్లాస్థాయి అధికారి నేటికి న్యాయశాఖ మంత్రి ఫరూక్‌ను కలువకపోవడం ఆ ఉన్నతాధికారి మంత్రిని కలిసేందుకు ఇష్టపడడం లేదనే వార్త సోషల్ మీడియాలో హాల్ చల్ చేస్తోంది. ఆశాఖకు సంబంధించిన పలువురు గజిటెడ్ అధికారులు మంత్రిని కలిసి అతనిపై పలు ఫిర్యాదులు చేశారు. అతని కుమారుడైన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌కు కూడ ఫిర్యాదు చేశారు. కడప జిల్లాలోని ఆర్జేడి డిఈఓపై పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. నంద్యాల జిల్లాలో విద్యాశాఖ అధికారుల వింతపోకడలు అధికంగా ఉన్నాయని సోషల్ మీడియాలో వార్తలు హాల్‌చల్‌చేస్తున్నాయి. ఇందులో ప్రధానంగా 2023-24 విద్యాసంవత్సరంలో పాఠశాలలకు లైబ్రెరీ పుస్తకాలు సరఫరా చేసినందుకు ప్రతి ఎంఈఓలు రవాణా ఖర్చులు సొంతంగా పెట్టుకుని అయా పాఠశాలలకు సరఫరా చేశారు. నేటికి ఆ నిధులు ఎంఈఓ ఖాతాల్లో జమకాలేదు. ఆ నిధులు ఏమయ్యాయో అన్న ఫిర్యాదును కూడ మంత్రికి అందజేశారు. ఆ కార్యాలయంలో ఐదు మందికి ప్రభుత్వ వాహనాలు ఉపయోగిస్తున్నారు. ఈవాహనాలన్నింటికి డీజిల్, పెట్రోల్, డ్రైవర్ల ఖర్చులన్ని ప్రభుత్వమే భరిస్తుంది. దీనిపై కూడ మంత్రికి ఫిర్యాదు చేసిన సంఘటనలు ఉన్నాయి. 2023 జూన్‌లో జరిగిన సప్లమెంటరీ పరీక్ష స్పాట్ వాల్యుయేషన్‌కు రావాల్సిన నిధులు రాలేదన్న ఫిర్యాదును కూడ మంత్రికి వివరించినట్లు తెలుస్తోంది. ఒక మండల విద్యాశాఖాధికారి కొడుకుకు క్యాన్సర్ జబ్బుతో బాధపడుతుంటే కూడ సెలవు ఇవ్వని వైనం జరిగిందని ఉపాధ్యాయుల ముందు ఆ అధికారిని ఇష్టారాజ్యంగా మాట్లాడినట్టు తెలుస్తోంది. వైఎస్సారసీపీ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని పోస్టల్ బ్యాలెట్‌లు నేను వేపిస్తానంటూ లక్షల రూపాయలు వసూలు చేశారని ఫిర్యాదును మంత్రి దృష్టికి కొంత మంది తీసుకెళ్లారు. ఈవిషయాలన్నింటిపై మంత్రి రహస్య విచారణ జరరుపుతున్నట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలి



**ఆదోని, జూన్ 18, ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌ఆర్ లేబర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగ్, షూ, యూనిఫాం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉన్నత చదువులు చదువుకుని లక్ష్యాన్ని సాధించాలని కోరారు. అనంతరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్, బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో నంద్యాల జిల్లాకు 17వ స్థానం

**నంద్యాల విద్య, జూన్ 18, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాలు అధికారులు మంగళవారం విడుదల చేశారు. ఇందులో నంద్యాల జిల్లా 74 శాతం ఉత్తీర్ణత సాధించి 17వ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 17వ స్థానం నిలవడం విశేషం. జిల్లా వ్యాప్తంగా 3811 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 2080 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సుల్లో నంద్యాల జిల్లాలో 376 మంది పరీక్షలు రాయగా 232 మంది పాస్ అయ్యారని అధికారులు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు చింతించాల్సిన అవసరం లేదని మరోసారి పరీక్షలు రాసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు.

# బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి; ఎంఈఓ

## - నేడు బడికిపోతా కార్యక్రమంపై ర్యాలీ



**మిడుతూరు, జూన్18, ప్రభాతవార్త;** బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ఎంఈఓ శ్రీనాథ్ అన్నారు. ఈ మేరకు మండలకేంద్రమైన మిడుతూరులో మంగళవారం మండలస్థాయిలో నేను బడికి పోతా కార్యక్రమాన్ని ఎంఈఓ శ్రీనాథ్, హెచ్‌ఎం సాయి తిమ్మయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చేపట్టారు. విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశల మేరకు బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని, వంద శాతం విద్యార్థులు పాఠశాలల్లో నమోదు ఉండాలని, మధ్యలో బడిమానేసిన పిల్లలు అందరూ బడిలో ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. బాలికా విద్యను అందరూ ప్రోత్సహించాలని, దివ్యాంగుల పిల్లలు అందరు కూడా బడిలోనే ఉండాలని ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ, కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు రమణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.